సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
శుక్రవారం 03 జనవరి 2025 : పేజీలు 8

# ప్రభుత్వ నిధులు నీటిపాలు

**పార్కు పేరుతో నిర్మాణాలు**
**సుమారు రూ. 50 లక్షలతో చెరువులో కట్టడాలు**
**మండల అధికారుల పట్టడం లేదా?**



నందలూరు మేజర్ న్యూస్: గత వైసిపి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మండలానికి ఒక పార్కు ఏర్పాటు చేయాలని ఉద్దేశంతో నిధులను కేటాయించదం జరిగింది. పార్కులను ప్రజలకు అందుబాటులో నిర్మించవలసిన బాధ్యత మండల అధికారుల పై ఉన్నప్పటికీ కాంట్రాక్టు మాయజాలం తో కన్యకా చెరువులో సుమారు 50 లక్షల విలువైన పార్కును నిర్మిస్తూ ఉండడం ప్రజలను విస్మయానికి గురిచేస్తుంది. గత ప్రభుత్వం హయం ప్రాజెక్టుని మండలానికి తీసుకు రావడానికి మాజీ ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి ప్రస్తుత మండల అధ్యక్షుడు మేడా విజయ భాస్కర్ రెడ్డి లు ఎంత కృషి చేసినప్పటికీ స్థల సేకరణలో కొంచెం గందరగోళం ఏర్పడడంతో వచ్చినటువంటి పార్క్ ను మధ్యలోనే నిలిపివేశారు. అనంతరం అధికారం లోనికి వచ్చిన ప్రస్తుత కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆ పార్టీలోని కొంతమంది నాయకులు మండలంలోని అధికారుల పైన ఒత్తిడి తీసుకువచ్చి చెరువులో పార్కును నిర్మించేందుకు వారి అనుమతులు తీసుకొని పనులు ప్రారంభించారు. ప్రజల కోసం ఏర్పాటు చేసే ఈ పార్కు నీటి లో నిర్మించడం ఏమిటో అని ప్రజలు గుసగుస లాడుతున్నారు. నేడు నిర్మిస్తున్న ఈ పార్కు కన్యకా చెరువు నిండడంతో పార్కు కూడా నీటిలో మునిగిపోయి ఉంది, దీన్ని చూసిన ప్రజలు సుమారు రూపాయలు 50 లక్షలు నిధులు నీటి పాలు అయ్యాయని యదేవా చేస్తున్నారు. వైసిపి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మండలాన్ని అభివృద్ధి కోసం పార్కును ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. దీనికి సంబంధించి మండల అధికారులు అధికారంలో ఉన్న నాయకులకు దాసోహం అయిపోయారు అనడంలో ఎటువంటి సందేహం లేదు. పార్కులు పిల్లలు ఆడుకునే ప్రదేశాలు ఎటువంటి చోట నిర్మించాలో తెలియని వ్యక్తులకు కాంట్రాక్టులు ఇవ్వడం మన మండల అధికారుల కే సాధ్యం అని మనకు సారి రుజువు చేశారు. ఈ పార్కు పూర్తయితే చెరువు లో ఈత కొట్టడానికి ఉపయోగపడుతుంది తప్ప కుటుంబాలతో కలసి వెళ్ళడానికి పనికి రాదని స్థానికుల వాదన. వేచి వేచి చూడాలి అధికారులు దీనిపై ఎటువంటి చర్యలు తీసుకుంటారో...?

**హిందూ స్మశాన వాటిక అభివృద్ధికి సంపూర్ణ సహకారం : ఎమ్మెల్యే షాజహాన్** 8లో

## ఆ అవకతవకల అధికారిపై

# చర్యలు ఎప్పుడో?

ఏఈ అంటే అసిస్టెంట్ ఇంజనీర్ అని అర్థం. అయితే ఒక ఏ ఈ మాత్రం ఎన్నికలలో నిబంధనలతో పని లేకుండా తమకు కావలసిన వారికి పదవులు కట్టబెట్టేందుకు ఎన్నికల నిబంధనలను కూడా తుంగలో తొక్కి అసిస్టెంట్ ఇంజనీర్ కాస్త అవకతవకల ఇంజనీర్ గా అవతారం ఎత్తారు. గ్రామాలలో అత్యంత తక్కువ ప్రాధాన్యత ఉండే సాగునీటి చెరువు సంఘాల ఎన్నికలలో సుండుపల్లి మండలంలో పనిచేస్తున్న ఒక ఏఈ నిర్వహించిన విధులు చూస్తే అసలు అధికారులకు రాజ్యాంగంపై, ఎన్నికల నిర్వహణపై అవగాహన ఉందా అని అనుమానాలు కలగక మానవు. ఇంతకీ ఆ అవకతవకల అధికారి చేసిన మాయ ఏంటో చూద్దాం

- ఎన్నికలనే అపహాస్యం చేసిన ఘనుడు
- సాగునీటి చెరువు ఎన్నికలలో ఏఈ లీలలు
- అవకతవకలు స్పష్టంగా కనబడుతున్న సాగదింపులు ఎందుకు?
- ఎన్నికల అధికారి ఇలానేనా వ్యవహరించేదంటూ విమర్శలు
- ఆధారాలతో సహా నిరూపితమైన చర్యలు తీసుకోవడం లో జాప్యమేలా?
- రెండు రోజుల్లో నివేదిక ఇవ్వాలన్న ఎన్నికల ఉప అధికారి
- నేటి వరకు కానరాని చర్యలు

వార్త 4లో





# గిరిజన మృతదేహంతో దోబూచులాట

## గంటపాటు ఆసుపత్రి ఎదుటే నిరీక్షణ ...టిడిపి నాయకుల ఆగ్రహం



తంబళ్లపల్లె,మేజర్ న్యూస్ తంబళ్లపల్లె ప్రభుత్వ ఆసుపత్రి ఇప్పటికే సకాలంలో వైద్యం అందక రోగులను పట్టించుకోలేదని ఆరోపణలు ఉండగా మరోమారు గాడి తప్పి రచ్చకెక్కింది. గురువారం తంబళ్లపల్లె మండలం గోపి దీన్నె పంచాయితీ ఉప్పులూరు వాండ్ల పల్లెకు చెందిన శ్రీరాములు నాయక్ (58) గత కొన్నాళ్లుగా ఊపిరితిత్తుల సమస్య తో తంబళ్లపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. గురువారం ఇంటి వద్ద సమస్య తీవ్రమవడంతో 108కు ఫోన్ చేశారు. ఎంపీ కుంట నుండి 108 వాహనం వచ్చి శ్రీరాములు నాయక్ ను మదనపల్లి కు తరలించడానికి బయలుదేరారు. అయితే శ్రీరాముల నాయక్ ను తంబళ్లపల్లె సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అప్పటికే ఆయన శ్వాస అందక మృతి చెందాడని 108 వాహనంలో నుండి దింపి ఆసుపత్రిలోకి తరలించడానికి 108 సిబ్బంది ముట్టుకోవడానికి ససేమిరా అని మీరే తీసుకెళ్లండి అని చెప్పడంతో సమస్య ఏర్పడింది. శ్రీరాములు నాయక్ ప్రాణంతో ఉన్నాడా లేడా పరీక్షించడానికి సైతం ఎవరు ముందుకు రాక స్ట్రెక్చర్ పై ఆసుపత్రి ముందే ఆపారు. దీంతో ఆగ్రహానికి గురైన శ్రీరాములు నాయక్ సోదరుడు మాజీ సర్పంచ్ రమణ నాయక్ తో పాటు తెలుగుదేశం నాయకులు సుధాకర్ రెడ్డి, మూలపల్లె ధన శేఖర్ లు ఆగ్రహంతో ఆసుపత్రిలో సిబ్బందిపై విరుచుకుపడ్డారు. అనంతరం డ్యూటీ డాక్టర్ వచ్చి అతను చనిపోయాడని తెలిపారు. ఓ గిరిజన మృతదేహాన్ని ఆసుపత్రిలోకి తీసుకు వెళ్లడానికి ఇంత నిర్లక్ష్యమా అని 108 సిబ్బందితో పాటు ఆసుపత్రి సిబ్బందిపై టిడిపి నాయకులు దుయ్యబట్టారు. సమస్య తెలుసుకున్న పోలీస్ కానిస్టేబుల్ రమణ వచ్చి శ్రీరాములు నాయక్ బంధువులు, టిడిపి నాయకులకు నచ్చజెప్పి మృతదేహాన్ని ప్రైవేటు వాహనంలో ఎక్కించి పంపించడంతో సమస్య సద్దుమణిగింది. ఈ సమస్యపై టిడిపి నాయకులు మాట్లాడుతూ ఆసుపత్రి పనితీరు రెండు మాసాలుగా గతి తప్పిందని సకాలంలో వైద్య సేవలు అందక పోవడం పై ఆస్పత్రి నిర్వహణ మొదటికి వచ్చిందని జిల్లా ఉన్నతాధికారులు స్పందించాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మండల ప్రత్యేక ఆహ్వానితుడు చిన్నరెడ్డి కన్నుమూత



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ తంబళ్లపల్లె మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు దయ్యాల చిన్న రెడ్డి గురు వారం గుండెపోటుతో ఆకస్మిక మృతి చెందారు. ఆయన మృతికి మండల అభివృద్ధి అధికారి ఉపేందర్ రెడ్డి, వైకాపా మండల అధ్యక్షుడు చౌడేశ్వర, ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి, కో ఆప్షన్ మెంబర్ జమాల్ బాషా, ఉపాధ్యక్షుడు కోటిరెడ్డి, కరీం, సర్పం చుల సంఘం అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, టీచర్ రెడ్డప్ప రెడ్డి, మండలంలోని ఎంపీటీసీలు, సర్పం చులు, వాటర్షెడ్ చైర్మన్లు, సింగల్ విండో సభ్యులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు సంతాపం ప్రకటిం చారు. చిన్నరెడ్డి ప్రస్తుత ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి ప్రధాన అనుచరు డుగా మాజీ ఎమ్మెల్యే కలిచర్ల ప్రభాకర్ రెడ్డి సన్నిహితుడుగా మొలకలచెరువు మార్కెట్ కమిటీ మెంబర్ గా, కన్నెమడుగు ఉపసర్పంచిగా నేడు మండల ప్రత్యేక ఆహ్వానితుడిగా నిస్వార్థ ప్రజాసేవ చేసి ప్రజల మన్ననలు పొందిన నాయకుడని కొనియాడారు. ఆయన మృతి వైకాపాకు తీరని లోటని పలువురు తెలిపారు.

# హిందూ స్మశాన వాటిక సాధన వెనుక అనేకమంది కృషి

## - టిడిపి నాయకులు ఆర్.జె.వెంకటేష్



మదనపల్లె,మేజర్ న్యూస్ : నిమ్మనపల్లె రోడ్డు,బసినికొండ పంచాయతీలో హిందూ స్మశాన వాటిక సాధన వెనుక అనేక పోరాటాలు ఉన్నాయని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు.గురువారం హిందూ స్మశాన వాటిక అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సమా వేశానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషాతోపాటు ఆర్.జే.వెంకటేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ హిందూ స్మశాన వాటిక సాధన వెనుక సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు కంచర్ల శ్రీనివాసులు నాయుడు కృషి అమోఘమన్నారు.అప్పట్లో స్మశాన వాటిక కొరకు లక్ష సంతకాల సేకరణ,వైకుంఠ రథం ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. బసినికొండ పంచాయతీ 971 సర్వే నెంబరు నందు 6.58 ఎకరాలు హిందూ స్మశాన వాటికకు కేటాయించారని,అయితే అందులో సగం క్రైస్తవుల స్మశాన వాటికకు ఇచ్చారని,దీంతో వారు శరవేగంగా పనులు మొదలు పెట్టారన్నారు.వాస్తవానికి మాజీ ఎమ్మెల్యే నవాజ్ బాషా హిందూ స్మశాన హిందూ స్మశాన వాటిక స్థలం కేటాయింపుకు సహకరించారన్నారు.దీంతో హిందూ స్మశాన వాటిక స్థలం కాపాడుకోగలిగామన్నారు.ప్రస్తుతం ప్రజానాయకుడు షాజహాన్ బాషా ఎమ్మె ల్యేగా ఉండడం మరింత సానుకూలంశమని, ఆయన సహకారంతో హిందూ స్మశాన వాటికను అభివృద్ధి చేసుకోవాలన్నారు. ముఖ్యంగా స్మశాన వాటికకు ప్రహరీ గోడ,బోరు వేయడం, మౌలిక సదుపాయాలు కల్పించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.హిందూ స్మశాన వాటిక అభివృద్ధికి ముందుకు వచ్చిన దాతలు,టిడిపి నాయకులు,బసినికొండ నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

# చెరువుల అభివృద్ధిపై దృష్టి సారించండి

## తంబళ్లపల్లె ఇంచార్జ్ జెసిఆర్




తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ తంబళ్లపల్లె మండలంలోని చెరువుల అభివృద్ధికి ఆయకట్టు చైర్మన్లు, టి సి మెంబర్లు కృషి చేయాలని ఆయకట్టు చెరువుల సంఘం ఉపాధ్యక్షుడు ఆదిరెడ్డిని తంబళ్లపల్లి ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి సూచించారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఆది రెడ్డి తన అనుచరులతో జయ చంద్రారెడ్డిని కలిసి తంబళ్లపల్లి మండలంలోని పలు చెరు వులు ఆయకట్టులో కాలువలు నిర్మాణాలు, చెరువు కట్టల బలోపేతం, తూముల మరమ్మతులు ఇంకా పలు సమస్యలు ఉన్నాయని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులు విడుదల చేయించాలని కోరారు. దీనిపై జేసీఆర్ స్పందిస్తూ పెద్దేరు ప్రాజెక్టుతో పాటు తంబళ్లపల్లె చెరువుల మరమ్మత్తులుకు అధిష్టానం దృష్టికి తీసు కెళ్లి పరిష్కరిస్తానన్నారు. ఆయన వెంట శివరాం, కృష్ణమూర్తి, టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# జనసేన పార్టీ మండల అధ్యక్షుడి ఆధ్వర్యంలో వారాహి క్రికెట్ టోర్నమెంట్




పెనగలూరు, మేజర్ న్యూస్ పెనగలూరు మండలం పరిధిలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 7 వ తేదీ మంగళవారం నుండి జనసేన పార్టీ మండల అధ్యక్షులు యర్రం శెట్టి హరిబాబు ఆధ్వర్యంలో వారాహి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు గొబ్బూరి హరికృష్ణ మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా నిర్వహించు వారాహి టోర్నమెంట్ యొక్క నియమ నిబంధనలు తెలియజెప్పారు. ప్రతి మ్యాచ్ కి 12 ఓవర్లు, సెమీఫైనల్స్ ఫైనల్ మ్యాచ్ కి 14 ఓవర్లు నిర్వహిం చడమైనది అని మొదటి బహుమతి 50 వేల రూపాయలు రెండోవ బహు మతి 20వేల రూపాయలుగా ఎంట్రీ పీజ్ 1500 రూపాయలుగా తెలియజేయడమైనది.

# 104 వైద్య సేవలను ప్రజలను సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా వైద్యాధికారి కొండయ్య



సంబేపల్లి, మెజర్ న్యూస్ మండల పరిధిలోనే ప్రతి గ్రామంలో 104 ద్వారా ప్రజల వద్దకే వైద్య సేవలో అందించే సేవలను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని జిల్లా వైద్యాధి కారి అన్నారు గురువారం మూటకట్ల గ్రామంలో 104 ద్వారా వచ్చే సేవలను జిల్లా వైద్యాధికారి ఆకాశంకంగా తనిఖీ చేశారు అక్కడ వైద్య సిబ్బంది అందించే వైద్య సేవలపై ఆయన ఆరా తీసి అక్కడ ఉన్నటువంటి ప్రజలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా డాక్టర్ కొండయ్య మాట్లా డుతూ వైద్య సేవలను ప్రతి ఒక్కరు సద్విని చేసుకోవాలని ఇక్కడ రక్త పరీక్షలు ఉచితంగా లభిస్తాయని అన్నారు అన్నారు. గుండెకు సంబంధించిన ఈసీజీ ఇటువంటి పరీక్షలు కూడా ఇక్కడ నిర్వహిసా్తరన్నారు ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు దోమతెరలను వాడాలన్నారు దోమతెరలు వాడడం వల్ల మలేరియా డెంగ్యూ చిక్కును జ్వరాలు రాకుండా ఉంటాయన్నారు గ్రామాల్లో లార్వాలు వృద్ధి చెందకుండా వాటిపై ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు ఈ కార్య క్రమంలో డాక్టర్ మధుసూదన్ రెడ్డి యూనిట్ ఆఫీసర్ ప్రసాద్ యాదవ్ హెల్త్ అసిస్టెంట్ హెల్త్ అసిస్టెంట్ రవిశంకర్ ఏఎన్ఎంలు ఆశాలు పాల్గొన్నారు.

# ఉద్రిక్తతకు దారితీసిన మండల సర్వసభ్య సమావేశం

## - కోరం లేక వాయిదా ... భారీగా చేరుకున్న కూటమి నాయకులు, కార్యకర్తలు

ములకలచెరువు,మేజర్ న్యూస్ : తంబళ్లపల్లి నియోజకవర్గం,ములకలచెరువు మండల కేంద్రంలో గురువారం తంబళ్లపల్లె ఇంచార్జ్ జయచంద్రా రెడ్డి సూచనలతో తంబళ్లపల్లి సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు ఆధ్వర్యంలో ఎన్నడూ లేనివిధంగా వందలాది తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు ఎంపీడీవో కార్యాలయం వద్ద కదం తొక్కారు.ఉదయం జరగాల్సిన మండల సర్వసభ్య సమావేశం అడ్డుకోవడానికి టిడిపి శ్రేణులు తిష్ట వేశారు.తొలుత ఎంపీడీవో హరినరాయణ అధికారులు సర్వసభ్య సమావేశం గదిలో 12 గంటల వరకు వేచి చూసినా ఎంపీటీసీలు రాక కోరం లేకపోవడంతో సభను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు చెప్పారు.కార్యాలయం ఎదుటే ఉదయం 8 గంటల నుండి ఆవరణం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు జెండాలతో దొడ్డిదారి ఎంపిటిసిలు గో బ్యాక్ నినాదాలతో హోరెత్తించారు. కార్యాలయం పసుపుమయంగా మారింది.ఈ సందర్భంగా తంబళ్లపల్లె సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు మాట్లా డుతూ గత వైకాపా నాయకులు ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి ఎంపీటీసీ ఎన్నికల్లో దౌర్జన్యంగా ప్రత్యర్థులను భయభ్రాంతులను చేసి ఏకగ్రీవం చేసుకున్నారని దమ్ముంటే ఎంపీటీసీలు రాజీనామా చేసి తిరిగి ప్రజాక్షేత్రంలో ప్రజల ఓట్లతో గెలిచి సమావేశానికి రావాలని బహిరంగ సవాల్ విసిరారు.కాదని సమావేశానికి రావాలని చూస్తే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని సమావేశాన్ని అడ్డుకుని తీరుతామని హెచ్చరించారు. నేటి టిడిపి కూటమి పాలనలో ప్రజాస్వామ్యం ప్రాణం పోసుకొని ప్రజలు స్వేచ్ఛగా ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందిస్తున్న ఘనత మా ప్రభుత్వానికే దక్కిందన్నారు.గత చెరువు సంఘం ఎన్నికల్లో సైతం మా సత్తా చూపామని భవిష్యత్తులో ఏ ఎన్నిక జరిగిన వైకాపాకు ప్రజల ఆశీస్సులతో తగిన బుద్ధి చెబుతామని ధీమాగా చెప్పారు.ఈసందర్భంగా మదనపల్లె డీఎస్పీ కొండయ్య నాయుడు ఆధ్వర్యంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మరియు కార్యకర్తలు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం మహాసభల కరపత్రాలు విడుదల



ములకలచెరువు, మేజర్‌న్యూస్ : తంబళ్లపల్లి నియోజకవర్గం మొలకలచెరువు మండల పరిధిలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఈరోజు తంబళ్లపల్లి నియోజకవర్గం మొల కలచెరువు మండలంలో రైతులతో కనితి పత్రాలు విడుదల చేయడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల్లి రంగారెడ్డి మాట్లాడుతూ మన జిల్లాలలో ఉన్న సమస్యలన్నీ మన రాష్ట్ర నాయకులకు తెలియజేసే విధంగా అన్నమయ్య జిల్లా రాయచోటి బస్టాండ్ దగ్గర 8 -1 -2025 బుధవారం రోజున వచ్చి వారి వారి సమస్యలను తెలియజేసు కోవచ్చని అన్నారు. మన జిల్లాలోని సమస్యలు ప్రాజె క్టులు, చెరువులు, రెవెన్యూ సమస్యలు, కరువుతో ఇబ్బంది పడుతున్న సమస్య లు కూడా వారికి తెలియపరచ వచ్చని పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు, తంబళ్లపల్లి నియోజకవర్గ ఇన్చార్జి మనోహర్ రెడ్డి, మండల ఇన్చార్జి అంజనప్ప, రైతు సంఘాలు పాల్గొన్నాయి.

# సిమెంట్ రోడ్డు రహదారి నిర్మాణానికి భూమి పూజ



రైల్వేకోడూరు, మేజర్ న్యూస్ ఏడు లక్షల 50 వేలు రూపాయల వ్యయంతో వై కోట పంచాయతీ నందు సిమెంట్ రోడ్డు రహదారి నిర్మాణానికి ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ భూమి పూజ చేశారు. సిసి రోడ్ల నిర్మాణ పనులను కాంట్రాక్టర్లు నాణ్యతతో చేపట్టాలని ఎక్క డైనా నాణ్యత లోపం కనిపించినట్లయితే చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తెలియజేశారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు, వీధిలైట్లు ఏర్పాటు చేసి గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుందని, అందులో భాగంగానే ఈరోజు ఓబులవారిపల్లె మండలం, వైకోట గ్రామం నందు 7 లక్షల 50 వేల రూపాయల వ్యయంతో సిమెంట్ రోడ్డు రహదారి నిర్మాణానికి భూమి పూజ చేసి, కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు.

# రైల్వేకోడూరులో ఎస్సై నవీన్‌కు సన్మానం



రైల్వే కోడూరు (రూరల్) మేజర్ న్యూస్ రైల్వే కోడూరు పట్టణంలోని ఎస్ఐ గా పనిచేస్తున్న ఎస్సై నవీన్ బాబుకు కొత్త సంవత్సరం శుభాకాంక్షలును సిబ్బంది అందజేశారు. ముఖ్యంగా స్టేషన్ సిబ్బంది ఎస్ఐ వద్ద భారీ కేక్ ను కట్ చేసి నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఎస్సైకుపూలమాల వేసి అభినం దనలు అందజేశారు. కార్యక్రమంలో పుష్పరాజ్ సుబ్బరాజు, నరసింహ, స్వామి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చేతివృత్తిదారులకు పీఎం విశ్వకర్మ యోజన ఉపయుక్తం

### మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ శివలింగయ్య




మదనపల్లె టౌన్, మేజర్‌న్యూస్ : చేతివృత్తిదారులకు ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం ఎంతో ఉపయుక్తమని, ఈ పథకాన్ని చక్కగా సద్వినియోగం చేసుకోవాలని మదనపల్లి మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ శివలింగయ్య, డాక్టర్ స్వాతి చక్రపాణి పేర్కొన్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద ధాత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక మదనపల్లి ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా వున్న శిక్షణ కేంద్రంలో 7 రోజుల పాటు తాపీ మేస్త్రి శిక్షణ పూర్తి చేసుకొన్న వారికి గురువారం సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శివలింగయ్య మాట్లాడుతూ తాపీమేస్త్రిగా శిక్షణ పూర్తి చేసుకున్న వారు తమ నైపుణ్యాన్ని మరింతగా పెంచుకొని చక్కగా రాణించాలని సూచించారు. పోటీ ప్రపంచంలో ప్రతిభ ఉంటేనే ప్రతిఫలం దక్కుతుందని ఇలాంటి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకున్నప్పుడు మెరుగైన ప్రతిభతో రాణించే అవకాశం ఉంటుందన్నారు. డాక్టర్ స్వాతి చక్రపాణి మాట్లాడుతూ ఈ సర్టిఫికెట్ ద్వారా రూ.లక్ష వరకు ఎటువంటి పూచీకత్తు లేకుండా బ్యాంకు ఋణం పొందే అవకాశం, శిక్షణ కాలంలో రోజుకు రూ.500 స్టైఫండ్, రూ.15 వేలు విలువ గల టూల్ కిట్ ఉచితంగా ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీఎం విశ్వకర్మ యోజన ట్రైనింగ్ పార్టనర్ చక్రపాణి, మధుసూదన్, 71మంది తాపీ మేస్త్రి ట్రైనర్స్, కోఆర్డినేటర్ శంకరయ్య, సిబ్బంది ప్రసన్న, వినీతలు పాల్గొన్నారు.

# పోలిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ రాజంపేట మండలం పోలి గ్రామంలో రాజంపేట అగ్రికల్చర్ ఏడి, ఏవో రాజకుమారి, పకృతి వ్యవ సాయ సిబ్బంది సిద్దయ్య రైతులకు వరి నారు బీజా అమృతం సామూహికంగా ఏ విత్తనాలు విత్తన శుద్ధి చేయడం జరిగిందన్నారు. వారు మాట్లాడుతూ బీజామృతం తో విత్తన శుద్ధి వలన భూమి నుండి మరియు విత్తనం నుండి వచ్చే తెగులును అరికట్టవచ్చని రైతులు అందరికీ చెప్పి సామూహికంగా ఒకే చోట విత్తనం శుద్ధి చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఏడీ మాట్లాడుప్రకృతి వ్యవసాయం ప్రతి రైతుకు అవగాహన పొందాలని మరియు ఆరోగ్య రీత్యా ప్రతి ఒక రైతు చేయాలని రైతులకు సబ్సిడీతో పంటలకు డోన్ మందులు పంటలకు స్ప్రే చేసేవి కూడా సబ్సిడీ కింద రైతులకు అందు బాటులో ఉంటాయన్నారు. ఏవో రాజకుమారి రైతులకు వ్యవసాయం, వ్యవ సాయం సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు.

# నిచ్చల్ రెడ్డికి స్వాగతం పలికిన టిడిపి యూత్



రామాపురం మేజర్ న్యూస్: మండలంలోని కసిరెడ్డి గారి పల్లి పంచాయతీ. కొత్త రోడ్డు నారాయణపురంకు చెందిన ఏనుగుల సుధాకర్ స్వగృహం లో గురువారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తనయుడు నిచ్చల్ నాగిరెడ్డికి తెలుగుదేశం పార్టీ యూత్ ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనను యూత్ అందరూ కలిసి శాలువాతో పూలమాలల తో ఘనంగా సత్కరించారు. అనంతరం యూత్ ఏర్పాటుచేసిన ఇందు కార్య క్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు సుధాకర్ ఈశ్వరయ్య తిమ్మారెడ్డి. లోకేష్. రాజేష్. నారాయణ. ధనుంజయ. నాగరాజు ఆర్ ఎం పి డాక్టర్ ప్రసాద్ పాల్గొన్నారు.

# బిట్స్ ఇంజనీరింగ్, బి ఫార్మసీ విద్యాసంస్థల క్యాలెండర్ ఆవిష్కరణ



రామాపురం మేజర్ న్యూస్: మండలంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో గురువారం ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల పాధ్యాయులు ప్రిన్సిపల్స్‌కు నిర్వహించిన సమావేశంలో బిట్స్ ఇంజనీరింగ్ మరియు బీఫార్మసీ విద్యా సంస్థల చైర్మన్ ఎం భాస్కర్ పాల్గొని కాలేజీ డెవలప్మెంట్‌ను పిల్లలకు అంది స్తున్నీ సౌకర్యాలు ఎడ్యుకేషన్ గురించి వివరించడం జరిగింది. కార్య క్రమంలో రామాపురం మండలం విద్యాశాఖ అధికారులు రామకృష్ణుడు, జయ చంద్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. బిట్స్ ఇంజనీరింగ్ బి ఫార్మసీ విద్యా సంస్థల 2025 క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగింది.

# క్యాలెండర్ ఆవిష్కరించిన తాసిల్దార్ మోహన్‌కృష్ణ, చిట్వేలు ఉప సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నముయ్య జిల్లా చిట్వేల్ మండలంలోని చిట్వేలి, బ్రాహ్మణ వీధి, పాత చిట్వేలి, అగ్రహారం గ్రామంలో నివాసం ఉంటున్నా అగ్ని కుల క్షత్రియ, వన్నీ కుల క్షత్రియ, పల్లి రెడ్డి, పల్లి కాపు, వన్నీ రెడ్డి, వన్నీ కాపు వర్గం కు చెందిన సుమారు 1500 కుటుంబాలుకు చెందిన యువకులు చిట్వేలి మండల తహసీల్దార్ మోహన్ కృష్ణ, చిట్వేలి సర్పంచ్ చౌడ వరం ఉమా మహేష్ రెడ్డిచే యూనియన్ క్యాలండర్ ఆవిష్కరణ కార్య క్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో అగ్రహారం సర్పంచ్ ప్రసాద్ రెడ్డి, వార్డుమెంబెర్స్ యూనియన్ సభ్యులు, పోలూరు నరసింహ, తోట వెంక టేష్, మోసాటి హరి కొండాపురం గణేష్, గ్రామ ప్రజలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యూనియన్ తరపున అందరికి శుభాకాంక్షలు తెలియజేసారు.

# వేరుశెనగ పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

### లక్కిరెడ్డిపల్లె ఏఏడి జయరాణి



రామాపురం మేజర్‌న్యూస్: రబీ సీజన్లో సాగుచేసిన వేరుశనగ పంటలో రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని లక్కిరెడ్డిపల్లె ఏఏడి జయరాణి అన్నారు మండలంలోని గోపగుడిపల్లి పంచాయతీలో గురువారం మండల వ్యవసాయ అధికారి నాగమణి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఈ రబీ సీజన్లో సాగుచేసిన పంటలు వివరాలను పంటల నమోదు చేసుకున్నారు లేదా అడిగి తెలుసుకున్నారు అనంతరం క్షేత్రస్థాయి లో వేరుశనగ పంటను పరిశీలించారు వేరుశనగ పంటలో చేపట్ట వలసిన సస్యరక్షణ చర్యల గురించి రైతులకు వివరించారు కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది రైతులు పాల్గొన్నారు

## ఆ అవకతవకల అధికారిపై

# చర్యలు ఎప్పుడో?

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్‌బీఅన్నమయ్య టి. సుండుపల్లె మండలం తిమ్మసముద్రం గ్రామంలో ఇటీవల జరిగిన సాగునీటి చెరువు సంఘాల ఎన్నికలు నిర్వహించారు. అయితే తిమ్మసముద్రం ఎన్నికలలో మాత్రం ఒక అధికారి చేసిన జిమ్మిక్కులు చూస్తే అసలు ఒక అధికారి అయ్యుండి ఇలా కూడా నిబంధనలను తుంగలో తొక్కుతారా అనేలా అవకతవకలు జరిగినట్లు స్పష్టంగా అర్థం అవడంతో, ఆ సమయంలోనే ఎవరైతే నష్టపోయారో సదరు రైతులు ఎన్నికలను అడ్డుకునేందుకు ప్రయత్నించారు. అయితే మరి సహాయం చేయాలనుకున్న నాయకులపై సదరు అధికారికి ప్రేమో లేక కాసులకు కక్కుర్తి పడ్డారో తెలియదు కానీ అనర్హత గల వ్యక్తులను కూడా అర్హులుగా జీవించి వారికి పదవి కట్టబెట్టారు. ఇదే విషయంపై అభ్యంతరాలు వ్యక్తం కావడంతో సదరు అంశంపై ఇరిగేషన్ డియి మురళీకృష్ణ ఆధ్వర్యంలో నిజ నిర్ధారణ కమిటీ వేసి రెండు రోజుల్లో నివేదిక తప్పనిసరిగా ఇవ్వాలని లేని పక్షంలో చర్యలు తీసుకుంటామని జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేశారు. మరి ఆదేశాలు ఎంత వేగంగా వచ్చాయో మరి అంత వేగంగా ఆ అవకతవకల అధికారిపై చర్యలు మాత్రం లేవని పలువురు ఆరోపిస్తున్నారు. అయితే సదరు విచారణ అధికారి మాత్రం జీవో ప్రకారం ఉన్న రెండు రోజులలో కాకుండా తీరికగా ఓపిక చేసుకుని కాలయాపన చేస్తూ విచారణ చేయడం, సదరు అంశంపై నివేదికను జిల్లా ఎన్నికల ఉప అధికారి ఈ ఈ వెంకట్రామయ్యకు పంపించడం జరిగిపోయాయి. అయితే నేటి వరకు ముగ్గురు పిల్లల తండ్రికి తెలిసి ఎన్నికలో గెలుపొందినట్లు నియామక పత్రం ఇచ్చిన గ్రామ ఎన్నికల అధికారి పై చర్యలు మాత్రం కనిపించలేదు. సదరు ఎన్నికల అధికారి మాత్రం తనకేమీ కాదన్నట్లు, నన్నెవరూ ఏం పీకలేరు అన్నట్లు ప్రవర్తిస్తుండడం పలు అనుమానాలకు తావిస్తోంది. ముగ్గురు పిల్లల ఉన్న వ్యక్తులు స్థానిక సంస్థలలో పోటీ చేయడానికి అనర్హులు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఈ విధానానికి త్వరలోనే స్వస్తి పలుకుతామని చెప్తున్నా అందుకు సంబంధించి ఎటువంటి జీవోలు ఈ ఎన్నికల సమయానికి విడుదల కాలేదు. మరి ముగ్గురు పిల్లలు ఉంటే అనర్హులనే అంశాన్ని కాదని సదరు వ్యక్తులను గెలుపొందినట్లు ప్రకటించిన అంశం బహిరంగంగానే కనిపిస్తున్న అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తూ ఉండడం చూస్తుంటే అధికారులకు కూడా భారీ స్థాయిలో ముడుపులు ముట్టినట్లు పలువురు బహిరంగంగానే గుసగుస లాడుకుంటూ ఉన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించిన నిర్వహించాల్సిన ఎన్నికలను సైతం తమకు ఇష్టం వచ్చిన రీతిలో నిర్వహించిన ఎన్నికల అధికారిని కానీ సదరు ఎన్నికపై గాని ఇప్పటివరకు ఎటువంటి నిర్ణయం తీసుకోపోవడం చూస్తుంటే కలెక్టర్ కళ్ళను సైతం కప్పే ప్రయత్నం జరుగుతున్నట్లు పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

### సారు మీకు నిబంధనలు తెలియవా?

ఎన్నికల నియమావళి ప్రకారం స్థానిక ఎన్నికలలో పోటీ చేయాలంటే ముగ్గురు సంతానం ఉంటే అనర్హులు. అలాగే సాగునీటి చెరువు సంఘాలలో పోటీ చేయాలంటే ఆ చెరువు కింద భూములు ఉండాలి. భూములు కూడా ఎవరు పోటీ చేస్తారో వారి పేరుతోనే ఉండాలి. మరి ఎన్నికల అధికారిగా పనిచేసిన సదరు అధికారికి మాత్రం నిబంధనలు, నియమాలు ఏమీ అవసరం లేదు, నాకు నచ్చినట్లే చేస్తా నాకు నచ్చిన వాడిని గెలిచినట్లు ప్రకటిస్తా అంటూ ఎన్నికలను పూర్తిగా అపహాశ్యం చేసేసారు. ముగ్గురు సంతానం ఉన్న ఇద్దరు వ్యక్తులను అనర్హులుగా ప్రకటించకుండా అర్హులుగా ప్రకటించి గెలుపొందినట్లు ఆ అవకతవకల అధికారి ప్రకటించేశారు. తండ్రి పేరుతో ఉన్న భూమి నీ పెట్టి కొడుకు పోటీ చేస్తే దానిని కూడా అర్హుడు గానే ప్రకటించి అతనిని కూడా గెలిచినట్టు ప్రకటించారు అధికారి. స్పష్టంగా నిష్పక్షపాతంగా నిర్వహించవలసిన ఎన్నికలలో కూడా ఎంతో గౌరవప్రదమైన అధికారిగా పని చేస్తూ కూడా ఎటువంటి నియమ నిబంధనలు పాటించకుండా ప్రలోభాలకు లొంగి అర్హులను అనర్హులుగా ప్రకటిస్తూ, అర్హులను అర్హులుగా ప్రకటించి ఎన్నికలను అపహాస్యం చేసి కొందరికి స్వామి భక్తిని చాటుకున్నారు ఆ అధికారి. టీసీ గా ఎన్నిక అయిన వ్యక్తికి చెందిన భూమి తన పేరా లేకున్నా .తన తండ్రి పేరుతొ ఉన్న పాస్ బుక్ చూపించి ఎన్నికల తంతుని నిర్వహించారని ఆధారాలతో సహా బయటికి రావడం, ముగ్గురు పిల్లలు ఉన్న వారిని అర్హులుగా ప్రకటించడం, పోటీ చేసిన ఇతరుల వద్ద అన్ని పత్రాలు ఉన్న కావాలనే పత్రాలు లేవని వారిని అనర్హులను చేయడం, సమయం దాటి పోయాక ఎందుకు నామినేషన్ వేయిస్తున్నావంటే అంతకు ముందు రాహు కాలం ఉందని సదరు అధికారి చెప్తుండటం చూస్తుంటే ఈయన అధికారిగా కంటే తన ఉద్యోగానికి రాజీనామా చేసి జాతకాలు భూత వైద్యం చేసుకుంటే మంచిదని పలువురు భారీగా విమర్శిస్తున్నారు. మరి సదరు అధికారి చేసిన విన్యాసాలు కళ్ళ ముందు కనబడుతున్న రెండు రోజుల్లో నివేదిక ఇవ్వాల్సిన అధికారులు ఏమి ఇచ్చారో తెలియదు, ఎవరికి ఇచ్చారో తెలియదు మరి వారు ఏమి చర్యలు తీసుకుంటారో తెలియదు కానీ మొత్తానికి ఎన్నికల నిబంధనలను తుంగలో తొక్కడంలో ఆ ఏఈ రూటే సపరేట్ అని పలువురు విమర్శిస్తున్నారు. మరి ఉన్నతాధికారులు ఎన్నికల ఆదేశాలను బేఖాతరు చేసి ప్రజాస్వామ్య బద్ధంగా జరగాల్సిన ఎన్నికలను అపహాస్యం చేసిన అధికారిపై చర్యలు తీసుకుంటారో లేక కాలయాపన చేసి ప్రజల ముందు పలచన అవుతారో వేచి చూడాలి.

## నిరంతర శ్రామికుడు జి.వి.నాయుడు

### ఎమ్మెల్యే షాజహాన్ బాషా



మదనపల్లె టౌన్, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీలో జి.వి. నాయుడు నిరంతర శ్రామికుడని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు. గురువారం పొన్నీటిపాళ్యం పంచాయతీ, పనసమాకులపల్లికి చెందిన జీవి నాయుడు పుట్టినరోజుని పురస్కరించుకొని ఎమ్మెల్యే ఆయనకి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైకాపా పాలనలో వారి లోపాలను ఎత్తి చూపినందుకు జీవి నాయుడుపై అక్రమ కేసులు బనాయించి సుమారు రెండు నెలలపాటు జైల్లో ఉంచారన్నారు. ఎన్నికష్టాలు ఎదురైనా తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం అహర్నిశలు పనిచేశాడని గుర్తుచేశారు. పార్టీకి ఆయన చేసిన సేవలకు తగిన ప్రతిఫలం లభిస్తుందన్నారు. భవిష్యత్తులో జీవినాయుడు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. అనంతరం జివి నాయుడు ప్రజల శ్రేయస్సు కోసం పరితపించే నాయకుడు ఎమ్మెల్యే షాజహాన్ బాషా నాయకత్వంలో పనిచేయడం ఆనందంగా ఉందన్నారు. ఎమ్మెల్యే నాయకత్వంలో మదనపల్లి నియోజకవర్గం అభివృద్ధిలో సరికొత్త పుంతలు తొక్కుతోందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బీదం గురునాథ్ యాదవ్,నవీన్ చౌదరి,నాగార్జున బాబు, పసుపులేటి వినోద్ కుమార్,చెంద్రాయుడు,శివకృష్ణ పాల్గొన్నారు.

## వెలుగు సంస్థ

# చిన్నారులు,వృద్ధులకు అన్నదానం

### హాజరైన శ్రీకృష్ణ గ్రూప్స్ అధినేత శశిధర్ రావు



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : అమ్మచెరువు మిట్ట నందు గల వెలుగు సంస్థలో శ్రీకృష్ణ గ్రూపులు అధినేత శశిధర్ రావు కోడలు,హేమంత్ కుమార్ సతీమణి హిమజ పుట్టినరోజుని పురస్కరించుకొని గురువారం వెలుగు పాఠశాల,వృద్ధాశ్రమం, గరుండ సెంటరులో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా శ్రీకృష్ణ గ్రూపుల అధినేత శశిధర్ రావు వెలుగు సంస్థ విచ్చేసి చిన్నారులు,వృద్ధులను ప్రేమతో పలకరించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చిన్నారులు, వృద్ధులు హిమజకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చిన్నారులకు, వృద్ధులకు అన్నదాన కార్య క్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గంగాబోర్‌వెల్స్ రమేష్, వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్‌మోహన్ రెడ్డి, వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి, సోషల్ వర్కర్ గీత, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## చదువుకు పేదరికం అడ్డు కాకూడదు

### ముక్కారూపానంద రెడ్డి

ఓబులవారిపల్లి, మేజర్ న్యూస్ చదువుకు పేదరికం అడ్డు కాకూడదని రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జి, కూడా చైర్మన్ ముక్కారూపానందరెడ్డి తెలియజేశారు. గురువారం కాలేజీ ఫీజు కోసం 25 వేల రూపాయలు ముక్కారూపానంద రెడ్డి ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం చేసారు. ఇటీవల పెనగలూరు మండలం, కొండూరు గ్రామ వాస్తవ్యులు పసుపులేటి పద్మ భర్త ప్రమాదవశాత్తు యాక్సి డెంట్లో మరణించగా, అప్పటి నుంచి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పద్మజ ,వారి కుమారుడు కాలేజీ ఫీజు కొరకు ముక్కా వరలక్ష్మి కి తెలుపుగా వెంటనే స్పందించి వారికి 25 వేల రూపాయలు ముక్కా ఫౌండేషన్ ద్వారా కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మరియు రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి ఆర్థిక సహాయం చేశారు.



## విద్యాశాఖ అధికారులకు శుభాకాంక్షలు తెలిపిన యూటిఎఫ్ నాయకులు



పుల్లంపేట, మేజర్ న్యూస్ కొత్త సంవత్సరము విద్య, సామాజిక పరంగా అభివృద్ధి జరగడానికి ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది మరియు విద్యాశాఖ అధికారులు కలుసుకొని ముందుకు సాగాలని పుల్లంపేట మండల యుటిఎఫ్ నాయకులు సాంబశివరావు, వరదా రెడ్డి, శంకరయ్య, సి.వి. రమణమూర్తి, ఎస్వి. రమణ పేర్కొనడం జరిగింది. ఈ సందర్భంగా ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ మండలాన్ని విద్యాపరంగా ప్రతి విషయంలోనూ ముందంజులో ఉంచడానికి యుటిఎఫ్ చేసేటువంటి కృషి మరియు సేవ ఎనలేనిదని కొనియాడగడం జరిగింది. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు విద్యాశాఖ అధికారులకు మిఠాయి తినిపించి శుభాకాంక్షలు చెప్పి విద్యారంగ అభివృద్ధికి ఎప్పటికీ ముందుంటామని యుటిఎఫ్ నాయకులు చెప్పడం జరిగింది.

## విద్యాభివృద్ధికి ఈ శిక్షణ తరగతులే దోహదం




తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ తంబళ్లపల్లె మండలంలోని 69 పాఠశాలల అభివృద్ధికి హెడ్మాస్టర్లు, పాఠశాల కమిటీ చైర్మన్‌లకు ఇచ్చే శిక్షణ తరగతులు భవిష్యత్తులో దోహదపడతాయని ఎంఈఓ త్యాగ రాజు సూచించారు. గురువారం ఎమ్మార్సీలో హెడ్మాస్టర్లకు స్కూల్ కమిటీ చైర్మన్‌లకు విద్యార్థుల విద్య అభివృద్ధిపై రిసోర్స్ పర్సన్లు సత్యనారాయణ రావు, సాంబశివ, రామ చంద్రారెడ్డి శిక్షణ ఇచ్చారు. ఈనెల మూడవ తేదీ నుండి ఆరో తేదీ వరకు పాఠశాల స్థాయిలో శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఎంఈఓ త్యాగరాజు తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో ఎంఈఓ 2 నాగసుబ్బరాయుడు, ఎమ్మార్పీలు సుధాకర్, బాలకృష్ణ పాఠశాల కమిటీ చైర్మన్‌లు, హెడ్మాస్టర్లు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
03 జనవరి 2025

# భూసమస్యల సత్వర పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

## - టిడిపి జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్




కురబలకోట,మేజర్ న్యూస్ : భూసమస్యల సత్వర పరిష్కారానికే రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసిందని టిడిపి జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ పేర్కొన్నారు.గురువారం కురబలకోట మండలం,దాదంవారిపల్లి నందు ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సుకు పి.సురేంద్ర యాదవ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న భూసమస్యలను రెవెన్యూ సదస్సులో పరిష్కరించడం జరుగుతోందన్నారు.రెవెన్యూ అధికారులు గత ప్రభుత్వంలో కబ్జాలకు గురైన భూములకు సంబంధించిన మరియు గ్రామం నందు ఉన్న సమస్యలను రెవెన్యూ శాఖ మరియు ప్రభుత్వ అధికారులకు ప్రజలు అర్జీలను అందజేయడం జరిగిందన్నారు.రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలను పరిష్కరించి రైతులకు,ప్రజలకు న్యాయం చేయాలని ఆయన అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్,రెవెన్యూ సిబ్బంది,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యా కమిటీకి ఒక్కరోజు శిక్షణ



వీరబల్లి మేజర్ న్యూస్ మండలంలోని పాఠశాలల విద్య కమిటీ సభ్యులకు మరియు ఉపాధ్యాయులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని గురువారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం ఎం ఈ ఓ ఆధ్వర్యంలో లో నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాలల అభివృద్ధి పనితీరు వంటి కార్యక్రమా లను శిక్షణలో సభ్యులకు తెలిపినట్లు ఎంఈఓ చెప్పారు. ఈ శిక్షణ కార్యక్రమం ఉదయం నుండి సాయంకాలం వరకు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాఠశాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# హైందవ శంఖారావ సభ విజయవంతం చేద్దాం



బి.కొత్తకోట,మేజర్ న్యూస్ : జనవరి 5,2025 విజయవాడలో నిర్వహించ తలపెట్టిన హైందవ శంఖారావ సభను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం బి.కొత్తకోట పట్టణంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వ పరిధిలో ఉన్న దేవాలయాలన్నింటినీ హిందువులకు అప్పజెప్పాలని ,ప్రభుత్వ పెత్తనం తొలగించాలనే మరియు హైందవ సంస్కృతిపై జరిగే హైందవ శంఖారావం సభలో మనకు జరుగుతున్న నష్టాలని,సనాతన ధర్మ నష్టాలని తెలియజేస్తూ హిందువులందరినీ ఏకమై ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. పార్టీలకు అతీతంగా హిందువులందురూ ర్యాలీలో పాల్గొనడం హర్షణీయమని వారు పేర్కొన్నారు.

# శ్రీపతి చిన్నబాలుడు 10,116 రూపాయలు విరాళం




పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల పట్టణం లో స్నేహిత అమృత హస్తం సేవాసమితి నిర్మిస్తున్న నూతన భవన నిర్మాణం కొరకు రియల్ ఎస్టేట్ వ్యాపారి శ్రీపతి చిన్న బాలుడు 10,116 విరాళం మొత్తాన్ని శిల్పారామం లో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల కార్యక్రమం లో ఆయన కుమారుడు చక్రవర్తి మరియు శిల్పారామం పరిపాలన అధికారి సుధాకర్ ల చేతులమీదుగా విరాళం మొత్తాన్ని స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు కి అందజేశారు. ఈ సందర్భంగా చక్రవర్తి మాట్లాడుతూ ప్రజాశ్రేయస్సు కొరకై నిరంతరం, అహర్నిశలు కృషి చేస్తున్న స్నేహిత అమృత హస్తం సేవాసమితి బృందం సేవలు వెల కట్టలేనివి అని వారి సేవలు విస్తృత కోసం భవనం అవసరం తప్పనిసరి కావున మా వంతు బాధ్యత గా ఈ విరాళం అందజేశామని, భవిష్యత్ లో మరింత సహాయ సహకారాలు అందజేస్తామని అన్నారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ పుట్టినరోజులు, వేడుకలు, జ్ఞాపకార్థాలు ఇలా సందర్భం ఏదైనా, విరాళం ఎంతైనా భవన నిర్మాణం లో భాగస్వాములు అవ్వవచ్చు అని, 20 వేల రూపాయలు లేదా ఆపై విరాళం అందజేసిన వారి పేర్లు శాశ్వత శిలా ఫలకాల పై ముద్రించబడును అని, కావున ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యత గా సమాజ శ్రేయస్సు కొరకు తమవంతు విరాళం అందజేయడం ఎంతైనా అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా విరాళం అందజేసిన చిన్న బాలుడు కుటుంబానికి కృతజ్ఞత అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం సభ్యులు రామాంజనేయులు,శ్రీ రాజా కళా నిలయం డాన్స్ మాస్టర్ రాజా,సేవాసమితి సభ్యులు బండారు రాజు తదితరులు పాల్గొన్నారు.

# వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థాన క్యాలండర్‌ను ఆవిష్కరించిన ఎంఎల్ఏ పుట్టా




బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి దేవస్థానం వారు ముద్రించిన ఆంగ్ల నూతన సంవత్సర క్యాలెండర్,దేవస్థానం వారి డైరీని మైదుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ చేతుల మీదుగా బుధవారం నాడు తన వసతి గృహమునందు ఆవిష్కరించారు ముందుగా ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని శ్రీ వీరబ్రహ్మేంద్ర దేవస్థానం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి వేద పండితుల ఆశీర్వచనముల తో వారిని శాలువా పూలమాలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా వేద పండితులు పుట్టా సుధాకర్ యాదవ్ ను వేద మంత్రోచ్ఛరణములతో ఆశీర్వదించి ఆయన నియోజక వర్గం ప్రజలకు మరింత సేవ చేయాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని వారు ఆశీర్వాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మంగారిమఠం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పూజా శివ యాదవ్ సాంబశివారెడ్డి దేవస్థాన ఆలయ అర్చకులు శ్రీనివాసులు పూజారి, పవన్ పూజారి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందులనియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ రవీంద్ర రెడ్డి సతీమణి లత కి, మరియు సింహాద్రిపురం మండలం విద్యాశాఖధికారులు ఓబులేసుకి, శారదదేవికి, సింహాద్రిపురం మాజీ జడ్పీటీసీ సభ్యులు పోరెడ్డి ప్రభాకర్ రెడ్డికి రాష్ట్రోపాధ్యాయ సంఘం, ఆంధ్రప్రదేశ్ ఎస్టియూ పి 2025 డైరీలను, క్యాలెండరులను ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం ఏస్టియూ ఏపి నాయకులు అంగడి నాగేంద్ర పివి పద్మనాభరెడ్డి పి మహేంద్ర నాథ్ రెడ్డి, సి జనార్దన్ రెడ్డి, కె విజయ వర్ధన్ రెడ్డి పాల్గొనడం జరిగింది

# షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు అన్నదానం



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల పార్నపల్లి రోడ్డు నందు కొలువై ఉన్న మొట్టమొదటి శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం పురస్కరించుకుని ప్రత్యేక పూజలు అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్య క్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ప్రత్యేక అలంకరణ మంగళహారతులు తదితర పూజ కార్యక్రమాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనాన్ని కలిగించారు. అనంతరం ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లా డుతూ ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన పులివెందులలో మొట్ట మొదట కొలువై ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగు తుందని, స్వామివారిపై ఎంతో నమ్మకముతో ఆలయానికి వచ్చి భక్తులు తమ మొక్కలు చెల్లించుకుని పూజలు నిర్వహించడం జరుగుతోందని తెలియ జేశారు అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను అందజేశారు ఈ కార్యక్రమంలో సాయి సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు

# 5వ తేదీ నుండి బ్రహ్మంసాగర్ ఎడమ కాలువ నీరు నిలుపుదల

## ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కృష్ణారెడ్డి

బహ్మంగారిమఠం మేజర్ న్యూస్ బ్రహ్మంగారి మఠం లోని బ్రహ్మసాగర్ ఎడమ కాలువ ద్వారా రైతుల వ్యవసాయ పొలాలకు వచ్చే నీటిని ఈ నెల 5 వ తేదీ అనగా ఆదివారం నుండి నీటిని నిలిపివేస్తున్నట్లు తెలుగు గంగ ప్రాజెక్టు పోరుమామిళ్ళ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ, బ్రాహ్మసాగర్ ఎడమ కాలువ పరిధిలో ఉన్న బ్రహ్మంగారి మఠం,పోరుమామిల్ల, కలసపాడు మండలంలోని రైతులు ఈ విషయాన్ని పరిగణనలో పెట్టుకొని నీటిని వాడుకోవాలని ఆయన అన్నారు, ప్రభుత్వ టెండర్ల ప్రకారం, బ్రాహ్మసాగర్ ఎడమ కాలువ పరిధిలో ఉన్న అనుసంధాన కాలువలు, పిల్ల కాలువలు, అలాగే చెరువులు మొదలగు కాలువల ఇరువైపులా పెరిగి పోయిన కంపచెట్లు (జంగిల్ క్లియరెన్స్) తొలగించే పనులు జరుగుతున్నాయని, అందువలన బ్రహ్మసాగర్ ఎడమ కాలువనుండి రైతుల వ్యవసాయ పొలాలకు వచ్చే నీటిని ఈనెల 5 వ తేదీ అనగా ఆదివారం నుండి నిలిపి వేసి, మళ్ళీ పదిరోజుల తరువాత నీటిని వదులుతామనియన్నారు. కాబట్టి బ్రహ్మసాగర్ ఎడమ కాలువ పరిధిలో ఉన్న రైతులు గుర్తుపెట్టుకొని వ్యవసాయ నీటిని వాడుకోవాలని తెలిపారు. అంతేకాకుండా ప్రతి ఒక్క రైతుకూడ పిల్ల కాలువలపై కంపచ్చెట్లను తొలగించే పనులకు సహకరించాలని ఆయన కోరారు

# ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



కాశి నాయన మండలంలోని యం.ఆర్.సి మరియు నరసాపురం జడ్పీ హైస్కూల్ నందు జరిగిన ఆపస్ నూతన సంవత్సర 2025 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ ఓ.నిర్మల జెడ్.పి.హెచ్,ఎస్ ప్రధానోపాధ్యాయులు ఎ.కొండిశెట్టి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆపస్ జిల్లా అధ్యక్షులు శెట్టెం చెన్నయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంతో పాటు విద్యార్థుల్లో ఉపాధ్యాయుల్లో ధర్మ నిష్టను దేశభక్తిని క్రమశిక్షణను విలువలను నిర్మాణం చేయడం కోసం అహర్నిశలు ఆపస్ సంఘం పనిచేస్తుందని అన్నారు. ఉపాధ్యాయులు పిల్లలో సామాజిక స్పృహను బాధ్యతను పెంపొందించాలని కోరారు. కార్యక్రమంలో బొల్లు రమణయ్య పోకల సుబ్బారెడ్డి దండు సుబ్బారెడ్డి చంద్రశేఖర్ ఆచారి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నూతన భవన నిర్మాణ పనులు ప్రారంభం



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ పులివెందుల పట్టణం కొత్త బస్టాండ్ పక్కన హౌసింగ్ కాలనీకి వెళ్లే 100 అడుగుల రోడ్ సమీపంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి నిర్మిస్తున్న నూతన భవన నిర్మాణం లో భాగంగా నీటి వసతి కొరకు బోరు బావి వేయించారు. ఇందులో 240 అడుగుల మేర బోర్ వేయడం తో దాదాపు 2.5 అంగుళాల మేర నీళ్లు పడినట్టు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణంలో నీటి ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకుని ముందుగా బోరు వేయించామని, తదుపరి పనులు ప్రారంభించేందుకు దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఆయన కోరారు. ఏ సందర్భంలో అయినా భవన నిర్మాణంలో భాగస్వాములు కాదలచిన దాతలు 9966509364 కి సంప్రదించవలసి నదిగా ఆయన కోరారు. కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు నాగేంద్ర, పద్మనాభయ్య, మహమ్మద్ రఫీ, రాజశేఖర్ గుప్తా,రవి కుమార్, ప్రతాప్, రాజా, బండారు రాజు, నేత్ర సేకరణ టెక్నీషియన్ హరీష్ పాల్గొన్నారు

# పేదల పక్షపాతి నరేంద్ర మోడీ

## కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ రాణా

చింతకొమ్మదిన్నె : మేజర్ న్యూస్,జిల్లా పర్యటనలో భాగంగా గురువారం నాడు చింతకొమ్మాదిన్నె మండలం ఆకాక్షాత్మక అభివృద్ధి మండలంగా ఎంపికైందని అందువలన వాటిని పరిశీలించేందుకు బుగ్గలపల్లె పంచాయతీలో నాగిరెడ్డి పల్లె గ్రామంలో ఉన్న ఆరోగ్య మందిర్‌ను సందర్శించారు కేంద్ర శాస్త్ర సాంకేతిక, భౌగోళిక శాస్త్ర శాఖ మంత్రి జితేంద్ర సింగ్ రాణా,కేంద్ర మంత్రి వెంట చెరుకూరి శ్రీధర్, జిల్లా పరిషత్ సీఈఓ ఓబులమ్మ, కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి పాల్గొన్నారు, అనంతరం ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలను మందుల స్టాక్,ఓపి నమోదు సంఖ్య తదితర వివరాలను ఆరోగ్యశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు, బుగ్గలపల్లి ఎస్సీ కాలనీలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి గర్భవతులకు, బాలింతలకు, పసిపిల్లల పోసినపై ఆరా తీశారు కార్యక్రమంలో జిల్లా ఉపవైద్యాధికారులు డాక్టర్ ఉమా మహేశ్వర్ కుమార్, డాక్టర్ నాగ శశి భూషణ్ రెడ్డి,జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు,జిల్లా గణాంక అధికారి రమేష్ రెడ్డి,రెవెన్యూ డివిజనల్ అధికారి జాన్ ఇర్విన్,డిప్యూటీ డెమో రమణమ్మ,కుమారి మాణిక్యమ్మ,మండల తాసిల్దార్ నాగేశ్వరరావు, ఎంపీడీవో కుళాయి బాబు, స్థానిక వైద్యాధికారులు రాఘవేంద్ర, సునీత, టిడిపి నాయకులు టివి కృష్ణారెడ్డి, వై భాస్కర్ రెడ్డి, వీర కుమార్ రెడ్డి, మోహన్ బాబు, సుబ్బారెడ్డి, గోసుల రాజగోపాల్ రెడ్డి,గుత్తి రెడ్డి సుబ్బిరెడ్డి,పెట్రోల్ బంకు రవి,కమలాపురం బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు.

# తపాలా ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాడుతా

## జనరల్ సెక్రెటరీ వాసిరెడ్డి శివాజీ



జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్: దేశవ్యాప్తంగా ఉన్న తపాల ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాడుతూనే ఉంటానని వాసిరెడ్డి శివాజీ పత్రిక ముఖంగా తెలియజేశారు. గురువారం నాడు ఢిల్లీలో జరిగిన గ్రామీణ తపాల ఉద్యోగుల నుండి పోస్ట్మాన్ గా ప్రమోషన్ పొందినటువంటి ఢిల్లీ స్పెషల్ రిక్రూట్మెంట్ ఉద్యోగులతో ఆయన సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తపాలా ఉద్యోగుల సమస్యలపై ఎల్లవేళలా కృషి చేస్తానని, వారి యొక్క బెనిఫిట్స్ సౌకర్యాలపై ఉన్నత స్థాయి అధికారులతో చర్చించి మరిన్ని సదుపాయాలు కలిగేటట్లు ప్రయత్నం చేస్తున్నామ ఎఫ్ ఎన్ పి ఓ జాతీయ సెక్రెటరీ వాసిరెడ్డి శివాజీ తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొత్తగా సెలెక్ట్ అయినటువంటి పోస్ట్ మాన్ లకు శిక్షణతో పాటు నివాస సౌకర్యాలు కూడా అందించేటట్లు ప్రయత్నం చేసేలా ఉన్నతాధికారులు కోరారు. కార్యక్రమంలో ఎఫ్ ఎన్ పీ ఓ నాయకులు శ్రీ, చందు, చిన్న, ప్రకాష్, వరుణ్, వంశీ, శ్రీను, గంగాధర్, పాల్గొని ఎఫ్ ఎన్ పి ఓ యూనియన్ కు మద్దతును తెలిపి సహకరించాలని తెలియజేశారు

# 7న జిల్లా స్థాయి చిత్రలేఖన పోటీలు

కలసపాడు మేజర్ న్యూస్ : స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పాపిజెన్ని రామకృష్ణా రెడ్డి తెలిపారు. 15 ఏళ్ల లోపు విద్యార్థులు జూనియర్స్ గా, 30 ఏళ్ల లోపు యువత సీనియర్స్ గా పరిగణిస్తామన్నారు. జూనియర్స్ స్వామి వివేకానంద చిత్రం గీయాలని, సీనియర్స్ ప్రకృతిని కాపాడుకోకపోతే భవిష్యత్తులో జరగబోయే పరిణామాలపై చిత్రాలు గీయాల్సి ఉంటుందన్నారు. ఈ నెల 07 వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు ప్రొద్దుటూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ పోటీలు ఉంటాయన్నారు. చిత్రలేఖనానికి అవసరమైన సామాగ్రిని పోటీదారులే తెచ్చుకోవాలని, చిత్రం గీసేందుకు డ్రాయింగ్ షీట్ ను నిర్వాహకులే అందచేస్తారన్నారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రతి విభాగంలో రూ.5116, రూ.3116, రూ.2116 నగదు బహుమతితో పాటు ప్రశంసాపత్రం, జ్ఞాపిక, స్వామి వివేకానంద సాహిత్యం అందచేస్తామన్నారు. పోటీలలో పాల్గొనే ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్, స్వామి వివేకానంద సాహిత్యం అందిస్తామన్నారు.

# ఎస్టియు క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ ఎస్టియు పోరుమామిళ్ల మండల శాఖ క్యాలెండర్, డైరీని మండల విద్యాశాఖ అధికారి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రామిరెడ్డి, డాక్టర్ కరిష్మా, పశువైద్యాదు కారులు చెన్నారెడ్డి, వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భావి భారత పౌరులను తీర్చిదిద్దేది, పిల్లలకు చదువు తో పాటు నైతిక విలువలు బోధించేది సమాజ నిర్మాతలు అయిన ఉపాధ్యాయులు కావున సమాజములో అసాంఘిక కార్యకలాపాలు జరగ కుండా ఉంటాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పేద బడుగు బలహీన వర్గాల వారికి నాణ్యమైన విద్య నందించాలని తెలియజేశారు. సంఘాల సమిష్టి గా ఉన్న పుడే ఏవైనా సాదించుకోగలమని, ఎందరో త్యాగదనుల పలితంగా ఈరోజు మనం ఫలాల ను పొందుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర అదనపు ప్రధానకార్య దర్శి రమణారెడ్డి, రాష్ట్ర కళావేదిక కో కన్వీనర్ యమ్. రామకృష్ణారెడ్డి,రాష్ట్ర కౌన్సిలర్ చంద్ర హాసరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు పుల్లారెడ్డి, గురయ్య, శ్రీనివాసులు,కమిటీ కన్వీనర్లు కో-కన్వీనర్లు అబ్దుల్ హుస్సేన్,ఆనంద్, అధ్యక్ష ప్రధాన,ఆర్థిక కార్యదర్శులు, పుల్లయ్య, జయ రామిరెడ్డి, బాషా, రీజనల్ కో-కన్వీనర్ రమణయ్య,మండల కార్యవర్గ సభ్యులు జనార్ధన్ సెట్టి, సుబ్బారావు, జాఫర్ పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ షూటింగ్ బాల్ గేమ్స్‌కు ఎంపికైన రాయపాటి హరిబాబు



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల మండలం నాగులకుంట్ల గ్రామానికి చెందిన రాయపాటి హరిబాబు అనే విద్యార్థి ఇంటర్నేషనల్ షూటింగ్ బాల్ గేమ్స్ కి ఎంపికైనట్లు తల్లిదండ్రులు తెలిపారు.తల్లిదండ్రులు రాయపాటి చిన్న అంకాలయ్య, మున్నెల్లి గురమ్మా పెద్ద కుమారుడు రాయపాటి హరిబాబు. నిరుపేద కుటుంబానికి చెందిన హరిబాబును ఎవరైనా దాతలు సహాయం చేస్తే మంచి ప్రతిభను కనబరిచి మరిన్ని పథకాలు సాధిస్తానని హరిబాబు తెలిపారు. త్వరలో నేపాల్ లో ఇంటర్నేషనల్ గేమ్స్ జరుగుతున్నట్లు తెలిపారు. అనంతపురం జిల్లా తాడిపత్రిలో జరిగినటువంటి జాతీయ స్థాయి పోటీల్లో ఆంధ్రప్రదేశ్ టీం గోల్డ్ మెడల్ సాధించి ఇంటర్నేషనల్ ఎంపిక కావడం జరిగినది.జిల్లాస్థాయి, రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్స్ సాధించి షూటింగ్ బాల్ ఇంటర్నేషనల్‌కు ఎంపికయ్యారు. త్వరలో జరగబోయే ఇంటర్నేషనల్ షూటింగ్ బాల్ గేమ్స్‌కి విద్యార్థి వెళుతున్నట్లు తెలిపారు. 8179895382, 9014394783 ఎవరైనా దాతలు ఈ ఫోన్‌పే నెంబర్లకు సహాయం చేసినట్ల యితే మరిన్ని పథకాలు సాధిస్తాడని తల్లిదండ్రులు తెలిపారు. దయవుంచి దళిత పేద విద్యార్థికి స్పోర్ట్స్ పరంగా సహాయం చేయగలరని ఆకాంక్షిస్తు న్నామని తల్లిదండ్రులు తెలిపారు.

# పాఠశాలల అభివృద్ధికి యాజమాన్య కమిటీలు కృషి చేయాలి

## మండల విద్యాశాఖ అధికారులు గంగిరెడ్డి, సునీత

చెన్నూరు మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి పాఠశాల యాజమాన్య కమిటీలు కృషి చేయాలనీ మండల విద్యాశాఖాధికారులు గంగిరెడ్డి, సునీతాలు పేర్కొన్నారు.విద్య శాఖ ఆదేశాల మేరకు పాఠశాల యాజమాన్య కమిటీలకు ఒకరోజు శిక్షణా తరగతుల్లో భాగంగా చెన్నూరు బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఎంఈఓ లు పాల్గొని మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు,అధికారుల .ముఖ్యంగా యాజమాన్య కమిటీ ఎన్నిక విధానం,విధులు- బాధ్యతలు, పాఠశాలల్లో అభివృద్ధి,ఆరోగ్యం కోసం పాఠశాలలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా పాఠశాలలో పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలి, మొక్కలు పెంపకం,పాఠశాలలో చదువుతూ బడికి రాకుండా ఉండే వారిని పాఠశాలలకు ఎలా హాజరు పరచాలి? విద్యార్థులకు చదువుకునేందుకు ఎటువంటి విద్యా సదుపాయాలు కల్పించాలి, మధ్యాహ్నం భోజన పథకంలో వంట ఏజెన్సీల బాధ్యత ఎలా నిర్వర్తించాలి,పాఠశాలలో నిర్మించిన మరుగుదొడ్ల నిర్వహణ నిధి విషయం తోపాటు వాటివిధులు,బాధ్యతలు, మనబడి మన భవిష్యత్తు అనే అంశంపై ప్రధానోపాధ్యాయులకు,కమిటీ చైర్మన్ లకు ఏ విధంగా బాధ్యతలు నిర్వర్తించి పాఠశాల అభివృద్ధిని బలోపేతం చేయడానికి ఎటువంటి ప్రణాళికలు తయారుచేసి వాటిని అమలు చేయాలి పాఠశాలలో జరిగే అన్ని విషయాలపై విద్యార్థులు తల్లిదండ్రులకు అవగాహన కల్పించి వారిని కూడా భాగస్వాములను చేసుకొని సహాయకులుగా తయారు చేయాలన్నారు. సమావేశంలో ఆర్పిసి ఖాదర్బాషా,విద్యా కమిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దర్శించుకున్న చిత్తూరు ఎమ్మెల్యే

బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలోని శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారిని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ కుటుంబ సమేతంగా చిత్తూరు ఎమ్మెల్సీ దొరబాబు, చూడ చైర్మన్ కటారి హేమలత వారి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వీరికి ఆలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ మేనేజర్ ఈశ్వరయ్య చారి, పూర్వపు మఠాధిపతి కుమారుడు శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయ మర్యాదలతో ప్రత్యేక స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అలాగే శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఫోటోలు స్వామివారి రాసిన కాలజ్ఞానం పత్రులను చరిత్ర పుస్తకాలను వారికి అందజేశారు. అనంతరం జగన్మాత శ్రీ ఈశ్వరి దేవి అమ్మవారిని దర్శించుకున్నారు వీరికి ఈశ్వరి దేవి మఠం యాజమాన్యం ప్రత్యేక స్వాగతం పలికి తీర్థప్రసాదం అందజేశారు. ఆయన రాకతో స్థానిక మండల తెలుగుదేశం అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, తెలుగుదేశం నాయకులు సాంబశివారెడ్డి, పూజ శివ యాదవ్, దగ్గరుండి ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు.

# వాలంటరీ వ్యవస్థను మరిచిన ముఖ్యమంత్రి






వీరబల్లి మేజర్ న్యూస్ ఎన్నికల ప్రచారంలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వాలంటీర్లకు ఇచ్చిన హామీని మరిచాడని వెంటనే వాలంటీర్ వ్యవస్థను కొనసాగించాలని, మండలంలోని వాలంటరీలు తెలిపారు. రాష్ట్ర అసోసియేషన్ ఏఐ వైఫ్ అనుబంధ యూనియన్ సంఘం ఆధ్వర్యంలో వాలంటీర్ల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వాలంటీర్ల సంఘం నాయకులు మాట్లాడుతూ గత ఎన్నికల ప్రచారంలో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వాలంటరీ వ్యవస్థను కొనసాగిస్తానని వారికి జీతం పెంచుతానంటూ వాగ్దానాలు చేశారు. పదవి దక్కించుకున్న ముఖ్యమంత్రి వాలంటరీ వ్యవస్థనే మర్చిపోయారన్నారు. వయన మాటలు నమ్మి ఓట్లు వేసి నందుకు బాగా బుద్ధి చెప్పాడు అన్నారు. ఇప్పటికైనా వాగ్దానం మరిచిన ముఖ్యమంత్రి గుర్తు తెచ్చుకొని వాలంటరీ వ్యవస్థను కొనసాగించాలంటూ ఏకకంఠంగా తెలిపారు. అనంతరం న్యాయం చేయాలంటూ బ్యానర్ పట్టుకొని ర్యాలీతో వెళ్లారు. న్యాయం కావాలి న్యాయం కావాలి అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. అనంతరం మండల సచివాలయంలో పంచాయతీ సెక్రటరీ కాకి వరప్రసాద్‌రావుకు వినూతన వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు పాల్గొన్నారు.

# మండల స్థాయి పాఠశాల యాజమాన్య కమిటీలకు శిక్షణ కార్యక్రమం

రామాపురం మేజర్ న్యూస్: మండలంలోని ఏపీ మోడల్ స్కూల్ నందు గురువారం మండల స్థాయిలో పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులకు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు రామ కృష్ణుడు జయచంద్ర రిసోర్స్ పర్సన్స్ విశ్వనాథ, కుమార్, వెంకట సుబ్బయ్య ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సిఆర్‌ఎంటి గోవర్ధన్ విశ్వనాథ్, భానుమతి అంజనమ్మ పేరెంట్ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది

# శ్రీరామ రామాంజనేయులు ఆధ్వర్యంలో 2025 మొక్కలు పంపిణీ



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : నూతన సంవత్సరం-2025ని పురస్కరిం చుకుని జనసేన పార్టీ నాయకులు శ్రీరామ రామాంజనేయులు బర్మా రోడ్డు సాయిబాబా ఆలయం వద్ద 2025 మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా హాజరయ్యారు. సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మొక్కలను పంపిణీ చేసే వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ సేవా కార్యక్రమాలతో మదనపల్లి నియోజక వర్గంలో ప్రత్యేక గుర్తింపును తీసుకున్న జనసేన పార్టీ సీనియర్ నాయకులు రామాంజనేయులు ఆధ్వర్యంలో వారం రోజుల క్రితం మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహించి 100 యూనిట్లు రక్తాన్ని దాతల ద్వారా అందించారని, నియోజకవర్గ పరిధిలో 25 వేల మొక్కలు నాటేందుకు కార్యక్రమాన్ని ప్రారంభించిన రామాంజనేయులు స్ఫూర్తితో యువత ముందుకు వచ్చి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రతి పౌరుడు బాధ్యతగా మొక్కలు నాటి మదనపల్లి ప్రశాంతతను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నాగార్జున బాబు,మాజీ కౌన్సిలర్ బాబు నాయుడు, జీవి నాయుడు, విజయమ్మ, యువ నాయకులు శ్రీరామ హరిహరన్, జనసేన నాయకులు జగదీష్,శ్రీరామ వినోద్,నవీన్ చౌదరి, కమలామరి కృష్ణ, జెసిబి వేణు, షంషీర్, రఘుపతి నాయుడు, మల్లికార్జున నాయుడు, చిన్న మహేష్, ముసలికుంట నాగయ్య పాల్గొన్నారు.

# పాఠశాల యాజమాన్య కమిటీ శిక్షణ కార్యక్రమం



చిట్వేలు మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండంలోని అన్ని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఎస్‌ఎంసి సభ్యులకు ఈరోజు ఈరోజు జడ్పీహెచ్‌ఎస్ చిట్వేల్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓలు కోదండ నాయుడు, ఈశ్వరయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. చెన్నకేశవ రెడ్డి, శ్రీహరి, నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రత్యేకంగా నిర్వహిస్తున్న పాఠశాల యాజమాన్య కమిటీ శిక్షణ కార్యక్రమం పాఠశాల సమగ్ర అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని, ఎస్‌ఎంసి సభ్యులు పాఠశాల అభివృద్ధిలో ప్రముఖ పాత్ర వహిస్తారని పిల్లల హాజరు మధ్యాహ్న భోజన పథకం అలాగే పాఠశాల అభివృద్ధి వంటి కీలక అంశాల్లో ఉపాధ్యాయు లకు చేయూతనిస్తూ పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టేటటువంటి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం, మనబడి మన భవిష్యత్తు, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర వంటి సంక్షేమ పథకాలను విద్యార్థులకు పూర్తిస్థాయిలో నుంచి పిల్లల మానసిక శారీరక అభివృద్ధికి దోహదపడాలని తెలిపారు. ఎంఈఓలు మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క ఎస్‌ఎంసి సభ్యుడు ఉపాధ్యాయులు చక్కగా నేర్చుకొనే అంశాలను వారి పాఠశాలలో తప్పనిసరిగా అమలుపరిచేలా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ప్రతి ఉపాధ్యాయుడు ఎస్‌ఎంసి చైర్మన్ మిగతా సభ్యులు వారు తమ తమ పాత్రను సమర్తవంతంగా నిర్వహించినప్పుడే ప్రభుత్వం ప్రవేశ పెట్టేటటువంటి అనేక రకాలైనటువంటి సంక్షేమ కార్యక్రమాలు గ్రౌండ్ లెవెల్‌లో విద్యార్థులకు అంది వారు సమగ్రంగా ఉపయోగించుకొని అభివృద్ధి చెందుటకు సహాయ పడను. రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలలో అమలవుతున్న సందర్భంగా ప్రభుత్వం చాలా అమలు చేయాలని ఎంతో ప్రత్యేకంగా తీసుకున్నది. మండలంలోని పాఠశాలలో ఎస్‌ఎంసి సభ్యులు ఈ శిక్షణ కార్యక్రమంలో మీరు నేర్చుకున్న అంశాలను మీ పాఠశాలలో జరిగేటువంటి పాఠశాల స్థాయి శిక్షణ కార్యక్రమంలో అందరి ఎస్‌ఎంఎస్ సభ్యులకు గ్రామ ప్రజలకు తెలియజేసి వాటిని సమర్థవంతంగా అమలయ్యేలా విద్యార్థుల పాఠశాల సమగ్ర అభివృద్ధికి దోహదపడేలా కృషి చేస్తారని కోరడమైనది. కార్యక్రమంలో మండలంలోని అన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, చంద్రశేఖర్ ఎస్‌ఎంసి సభ్యులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధిలో విద్యా కమిటీ, ప్రజలను భాగస్వామి చేయాలి



రాజంపేట, మేజర్ న్యూస్ పాఠశాల అభివృద్ధిలో ప్రజలను భాగ స్వామ్యం అయ్యేలా పాఠశాలల యాజమాన్య కమిటీ చొరవ చూపాలని అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి కే.సుబ్రహ్మణ్యం పిలుపు నిచ్చారు. గురు వారం రాజంపేట పట్టణంలోని బాలికోనత పాఠశాలలో పాఠశాల యాజమాన్య కమిటీ సమావేశం జరిగింది ఈ సమావేశంలో విద్యా కమిటీ చైర్మన్‌లు 110 మంది, ప్రధానోపాధ్యాయులు 110 మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు సమయపాలన పాటించక పోయిన, పాఠశా లకు రాకపోయినా, వారిని ఇంటి వద్ద చక్కగా చదివించే బాధ్యత విద్య కమిటీ తీసుకోవాలని సూచించారు. ఇందుకు తమ నుంచి, ప్రభుత్వం నుంచి అన్ని విధలా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. జిల్లా ఉప విద్యాశాఖ అధికారి శివ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో నాణ్యమైన విద్య,అందుకు తగ్గ తరగతి గదులు గురించి పాఠశాల విద్యా కమిటీ ప్రజలకు తెలియ జెప్పాలని కోరారు. భవిష్యత్తులో పాఠశాల నిర్వహణలో విద్య కమిటీలు కీలకపాత్ర పోషించే అవకాశం ఉందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రఘునాథరాజు, ఎంఆర్‌సి జిలాన్ ఖాన్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో ఎస్‌ఎంసి పాత్ర కీలకం



కెవి పల్లి మేజర్ న్యూస్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పాఠశాల యాజమాన్యం కమిటీ సభ్యుల క్రియాశీల పాత్ర ఎంతైనా ఉందని మండల విద్యాశాఖ అధికారి పి రెడ్డి భాషా అన్నారు నేడు స్థానిక ఆదర్శ పాఠశాల నందు మండలంలోని మొత్తం 72 ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు యాజమాన్య కమిటీ సభ్యులకి ఒకరోజు శిక్షణా సమావేశం జరిగింది. ఈ శిక్షణా సమావేశాన్ని ఉద్దేశించి మండల విద్యాశాఖ అధికారి పి.రెడ్డి భాషా మాట్లాడుతూ పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం బాధ్యత తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచుటకు, పాఠశాల మౌళిక వసతుల కల్పనలో సమాజ భాగస్వామ్యం పెంచుటకు కృషి చేయాలని కోరారు. స్థానిక దాతలు మరియు పూర్వ విద్యార్థులు సహకారంతో ప్రభుత్వ బడిన అభివృద్ధికి కృషి చేయాలని,బడి బయట పిల్లలు లేకుండా చూడాలని బాల్య వివాహాలని నిర్మూలించాలని అన్నారు. రిసోర్స్ పర్సన్లు కె.ముని కృష్ణారెడ్డి , పి. సుధాకర్ , బి మన్మధ చారి రిసోర్స్ ఎస్‌ఎంసి చైర్మన్ ధనుంజయ నాయుడు సమావేశానికి హాజరైన ప్రధానోపాధ్యాయులకు, యాజమాన్య కమిటీ సభ్యులకు సెషన్ల వారి వారి పాఠశాల నిర్వహణలో కమిటీ సభ్యుల పాత్ర, బాల్య వివాహాల నిర్మూలన ,మరియు బడిబయట పిల్లలు లేకుండా చూడడం ఇంకా పిల్లలు మత్తు పదార్థాల వినియోగంపై కలిగే దుష్పరిమాణాలు గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా మండలం లో పాఠశాల అభివృద్ధికి కృషిచేస్తున్న ఇద్దరు పాఠశాల యాజమాన్య కమిటీ ఛేర్మెన్‌లకు సన్మానం చేయడం జరిగింది. ఆదర్శ పాఠశాల ఛేర్మెన్ రెడ్డి భాష చిన్న కమ్మపల్లి ఉన్నత పాఠశాల ఛేర్మెన్ శ్రీ ధనంజయనాయుడును సన్మానించారు. ఇంకా శిక్షణ సమావేశంలో రెండవ మండల విద్యాశాఖ అధికారి డి. సుబ్రహ్మణ్యం రెడ్డి స్థానిక ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అన్ని పాఠశాలల యాజమాన్య కమిటీ సభ్యులు మండల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల కోసం పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం

## నిరుపేదలకు అండగా సీఎం సహాయ నిధి

## రెండు లక్షల యాభై వేలు అందజేసిన ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్





అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్‌బీ నిరుపేదలకు వరంగా సీఎం సహాయనిది ఆదుకుంటుందని, పేదల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని వర్గాలకు మేలు చేస్తుందనీ రైల్వే కోడూరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ తెలియజేశారు. గురువారం 2లక్షల 50 వేలు రూపాయలు సీఎం సహాయనిది చెక్కులను బాధితుల నివాసం వద్దకే వెళ్లి అరవ శ్రీధర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపన్నులను ఆదుకోవడం మా బాధ్యత అని, తీవ్ర అనారోగ్యానికి గురై, అత్యవసర చికిత్సకు అవసరమైన ఓబులవారిపల్లి మండలం వైకోట గ్రామ చెందిన షేక్ నూరమ్మగారి తాజన్‌కి చికిత్స జరగక ముందే అత్యధికంగా 2,50,000 లక్షల రూపాయలు సీఎం సహాయ నిధి మంజూరు చేపించి చెక్కులను బాధితుల నివాసం వద్దకే వెళ్లి పంపిణీ చేశామని తెలిపారు. తీవ్ర అనారోగ్యానికి గురైన పేదలకు సత్వర సహాయం అందించడం కోసం నిర్విరామ కృషి చేస్తున్నామని, ముఖ్యమంత్రి సహాయని ద్వారా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామము లోని పేదల హార్దిక సహాయం అందజేయడం కోసం సమర్థవంతమైన ప్రత్యేక వ్యవస్థను ఏర్పరిచామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ఎన్డీఏ కూటమి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# డిఐజి కోయా ప్రవీణ్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన యల్లటూరి



రాజంపేట, మేజర్‌న్యూస్ కర్నూలు రేంజ్ డాక్టర్ కోయ ప్రవీణ్‌ని గురువారం ఆయన కార్యాలయంలో రాజంపేట జనసేన పార్టీ పార్లమెంటు సమన్వయకర్త యల్లటూరు శ్రీని వాసరాజు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా యల్లటూరు శ్రీనివాస రాజు మాట్లాడుతూ రాయలసీమ పరిధిలో శాంతి భద్రతలు అదుపులో ఉంచడానికి కృషి చేస్తున్నందకు ధన్యవాదాలు తెలుపుతూ గత వైసిపి ప్రభుత్వంలో మహిళలు, దళితులు, మైనారిటీలు పూర్తిగా రక్షణ కోల్పోయారని, వారి పురోగతి కోసం కృషి చేయాలని కోరారు.

# ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలి

## మండల విద్యాధికారి కరీముల్లా




కలికిరిమేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాల అభివృద్దే లక్ష్యంగా పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ లు పనిచేయాలని మండల విద్యాధికారి కరీముల్లా తెలిపారు. గురువారం మండల స్థాయి పాఠశాల యాజమాన్య కమిటీ ఒకరోజు శిక్షణ కార్యక్రమం మండల విద్యాశాఖ అధికారులు ఎస్ కరీముల్లా ఎం నాగార్జున ఆధ్వర్యంలో పాఠశాలల యాజమాన్య కమిటీ సభ్యుల ఒకరోజు శిక్షణ కార్యక్రమం మండల వనరుల కేంద్రం కలికిరి నందు జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్లు పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ విధులు, బాధ్యతలు, వారు పర్యవేక్షించాల్సిన అంశాలు, పాఠశాల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం మొదలైన అంశాలపై సభ్యులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆర్ పి లు గా ఎస్ మురాషవళి, పి ఖాదరవల్లి, శైలజ, జ్యోతి మరియు శివశంకర్ వ్యవహరించారు. ఈ శిక్షణను జనవరి 3, 4 మరియు 6 తేదీలలో పాఠశాల స్థాయిలో ఇదేవిధంగా పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులకు శిక్షణను ఇవ్వవలసిందిగా ఎంఈఓ తెలియజేశారు.

# హిందూ స్మశాన వాటిక అభివృద్ధికి సంపూర్ణ సహకారం

## - ఎమ్మెల్యే షాజహాన్ బాషా



మదనపల్లె,మేజర్ న్యూస్ : హిందూ స్మశాన వాటికను అభివృద్ధి చేసేందుకు మాజీ సైనిక ఉద్యోగి కంచర్ల శ్రీనివాసులు నాయుడు ఆధ్వర్యంలో నిమ్మనపల్లి రోడ్డు రామాచార్లపల్లి వద్ద ఉన్న హిందూ స్మశాన వాటికలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా హాజరయ్యారు. 70 ఏళ్ల క్రితమే హిందూ స్మశాన వాటిక కోసం ప్రభుత్వం కేటాయించిన 6.32 ఎకరాల భూమిలో కంప చెట్లు ఏపుగా పెరిగి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో స్మశాన వాటికను అభివృద్ధి చేసే దిశగా కంచర్ల శ్రీనివాసులు నాయుడు చేపట్టిన కార్యక్రమానికి పెద్ద ఎత్తున మదనపల్లి పట్టణ ప్రముఖులు రాజకీయ పార్టీ నేతలు తరలివచ్చారు. హిందూ స్మశాన వాటిక అభివృద్ధి కోసం ఎమ్మెల్యే షాజహాన్ బాషా రూ.లక్ష విరాళం ప్రకటించారు.ఎమ్మెల్యే స్ఫూర్తితో పెద్దఎత్తున దాతలు ముందుకు వచ్చి ఐదు లక్షల రూపాయలు విరాళం ప్రకటించారు. బసిని కొండ గ్రామానికి చెందిన మేస్త్రి గుట్ట రమణ రూ. 25 వేలు,రామాచార్లపల్లికి చెందిన విక్రమ్ రూ. 25 వేలు ,కౌన్సిలర్ నాగార్జున బాబు రూ.వేలు 50,జనసేన సీనియర్ నాయకులు శ్రీరామ రామాంజనేయులు రూ. 50 వేలు,వాల్మీకి సంఘం నాయకులు పులి శ్రీనివాసులు 10 వేలు, రజక సంఘం నాయకులు నాగయ్య 10 వేలు,నాదేళ్ల శివన్న 10 వేలు,లారీ సుధ 10 వేలు, ఎరుకుల సంఘం నాయకులు రమణ 5 వేలు,షంషీర్ 15 వేలు,రఘుపతి నాయుడు 25 వేల చొప్పున విరాళాలు ప్రకటించారు.దాతలు ఇచ్చిన విరాళాలే కాకుండా ఎమ్మెల్యే మరిన్ని నిధులు అందిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో స్మశానవాటికలో షెడ్ నిర్మాణం కోసం ఎమ్మెల్యే షాజహాన్ భాష చేతులు మీదుగా శంకుస్థాపన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ఆర్.జె.వెంకటేష్,నవీన్ చౌదరి,కత్తి లక్ష్మన్న,బాలప్ప గారి వెంకటరమణ,బిటి కళాశాల మాజీ కరస్పాండెంట్ వై.యస్. మునిరత్నం, సంగం హరి, చిన్న మహేష్, జెసిబి వేణు, విజయమ్మ, ఉషారాణి, బసినికొండ గ్రామప్రజలు,హిందూ సంఘాలు పాల్గొన్నారు.

# పక్కాగా వికలాంగుల పింఛన్ల ధ్రువీకరణ పరిశీలన

## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

రాయచోటి, మేజర్ న్యూస్ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే మార్గదర్శకాల మేరకు జిల్లాల వికలాంగుల పెన్షన్ల ధ్రువీకరణ పరిశీలన కార్యక్రమాన్ని పక్కగా చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం విజయవాడ నుంచి వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి కృష్ణబాబు, గ్రామీణ అభివృద్ధి ప్రత్యేక కార్యదర్శి శశిభూషణ్ కుమార్ మరియు సెర్ఫ్ సీఈవో వీర్య పాండ్యన్... సదరం వైకల్య ధ్రువీకరణ పత్రాల స్క్రీనింగ్ నూతన మార్గదర్శకాలపై జిల్లా కలెక్టర్లు, డిఆర్డిఏ, వైద్యారోగ్య, మున్సిపల్, జిఎస్డబ్ల్యూఎస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సెర్ఫ్ సీఈవో వీర్య పాండ్యన్ ప్రభుత్వం ద్వారా జారీ చేయనున్న నూతన మార్గదర్శకాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమావేశంలో అవగాహన కల్పించారు. ప్రతి జిల్లాలో వైద్య బృందాల ద్వారా సదరం వైకల్య ధ్రువీకరణ పత్రాల పరిశీలనను పూర్తి చేయాలని కలెక్టర్లకు సూచించారు. సమావేశం అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేయనున్న మార్గదర్శకాలను అనుసరించి సదరం వైకల్య ధ్రువీకరణ పత్రాల స్క్రీనింగ్ నిమిత్తం జిల్లాస్థాయిలో ఒక బృందాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వీరి ఆధ్వర్యంలో వివిధ మండల స్థాయి బృందాలను ఏర్పాటు చేస్తారన్నారు. ఆరోగ్య పింఛను దారుల ధ్రువీకరణ క్షేత్రస్థాయి పరిశీలన కొరకు ఒక స్పష్టమైన రోడ్డు మ్యాప్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఇందులో 85 శాతం, 40 శాతం పైబడిన రెండు కేటగిరీలలో పరిశీలన పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. ప్రస్తుతం జిల్లాలో దాదాపు 1600 మంది వరకు 85శాతం పైబడి వైకల్యత్వం కలిగిన వారు ఉన్నట్లు నివేదికలు చెబు తున్నాయని... వాటిని పరిశీలించాల్సిన బృందాల సంఖ్య ప్రకారం రూట్ మ్యాప్ ను సిద్ధం చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గ వారీగా ఆయా మండలంలో ఏ గ్రామంలో ఎన్నెన్ని పెన్షన్లు ఉన్నాయన్న సమాచారాన్ని ముందుగానే సిద్ధం చేసుకోవాలని తెలిపారు. బృందాలు ఏర్పాటైన పిదప షెడ్యూల్ ప్రకారం పరిశీలన పూర్తి చేయాలి. ఎక్కడ ఎవరి ఒత్తిడికి గురికాకుండా పారదర్శకంగా పరిశీలన పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాల మేరకు బృందాల ఏర్పాటు నిమిత్తం డిఎంహెచ్వో డిసిహెచ్ఎస్, కడప జిజిహెచ్ సూపరింటెండెంట్ లతో సమన్వయం చేసుకోవాలని, అలాగే క్షేత్రస్థాయిలో పరిశీలనకు వెళ్లే బృందాలకు సరైన వసతి సౌకర్యాలు ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని డిఆర్డిఏ పిడిని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం జారీ చేసే నూతన మార్గదర్శకాలు జిల్లాకు అందిన వెంటనే వైద్య బృందాల కేటాయింపు మరియు పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టి నిర్దేశిత కాలం పరివితిలోగా త్వరితగతిని పూర్తిచేయాలని చెప్పారు. అనంతరం వివిధ అంశాలలో కలెక్టర్ పలు సూచనలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ, వైద్యారోగ్య, పంచాయితీ, జిఎస్డబ్ల్యూఎస్ జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

